నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

ఆదివారం 26 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 26, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES


..2లో

## నేడు జగిత్యాల, వేములవాడకు

# అధినేత కేసీఆర్





జగిత్యాలలో సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ రమణ, తదితరులు

### ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్న ప్రగతి ప్రదాత

- భారీ జన సమీకరణకు సన్నాహాలు
- జగిత్యాలలో ఏర్పాట్లను పరిశీలించిన రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు
- మరో జగిత్యాల జైత్రయాత్ర కావాలని పిలుపు
- వేములవాడలో పరిశీలించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్
- ఇప్పటి వరకు పదకొండు సభలు సక్సెస్
- ఎన్నికల వేళ ప్రజలను చైతన్యం చేసిన గులాబీ బాస్
- బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్న ప్రగతిప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్, నేడు జగిత్యాల, వేములవాడకు రానున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదకొండు సభల్లో పాల్గొని జోష్ నింపిన ఆయన, బీఆర్ఎస్ అభ్యర్థులు డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఆదివారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్నారు. ఆయాచోట్ల బీఆర్ఎస్ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. విజయవంతం కోసం భారీగా జన సమీకరణ చేస్తున్నారు. శనివారం జగిత్యాలలో రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్, వేములవాడలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గాలను అన్నివిధాలా అభివృద్ధి చేసిన అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞత తెలిపేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. **- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)/ వేములవాడ/ జగిత్యాల కలెక్టరేట్**

## బీఆర్ఎస్ అంటే స్కీంలు కాంగ్రెస్ అంటే స్కాంలు



సుల్తానాబాద్‌రూరల్:గర్రెపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి గొర్రెపిల్లను బహూకరిస్తున్న యాదవులు

.. 16లో

- హస్తం పార్టీకి అధికారమిస్తే అంధకారమే
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- సుల్తానాబాద్ మండలంలో జోరుగా ప్రచారం
- అడుగడుగునా బ్రహ్మరథం

..వివరాలు 11లో

## కాంగ్రెస్‌ను నమ్మితే

# కరెంట్ ఖతమే..

- ఆ పార్టీకి అవకాశమిస్తే మోటర్లకు మీటర్లస్తయి
- ఉచిత కరెంట్ లేకుంట పోతది
- ఎవుసాన్ని నమ్ముకున్న రైతుల బతుకు ఆగమైతది
- మళ్లీ పాత రోజులు వస్తయి
- బాయిలకాడ జాగారమే అయితది
- ఆ నాయకులను నమ్మనే నమ్మద్దు
- కేసీఆర్‌ను గెలిపించుకుంటేనే మనకు బతుకు
- తేల్చి చెబుతున్న అన్నదాతలు



*యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కరెంటు సరిగా లేక అనేక కష్టాలు అనుభవించామని, మళ్లీ ఆ పార్టీని నమ్మితే కరెంట్ ఖతమైతుందని, ఒకప్పటి లాగానే బాయిలకాడ రాత్రి పూట నిద్రలు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు. మోటర్లకు మీటర్లు పెడితే బిల్లులు కట్టలేక భూములు పడావు పెట్టాల్సి వస్తుందని చెబుతున్నారు. కాంగ్రెసోళ్లు చెబుతున్నట్టు రైతులు 10 హెచ్‌పీ మోటర్ కొనే పరిస్థితి ఉంటదా? అని, అంత ఖర్చు ఎవరు భరిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఆపార్టీ వచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, పనికిరాని ముచ్చట్లు చెబుతున్నదని, దానిని రైతులెవరూ నమ్మరని స్పష్టం చేస్తున్నారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న బీఆర్ఎస్‌కే తమ మద్దతు ఉంటుందని చెబుతున్నారు.* ***- కరీంనగర్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)***

### అర్ధరాత్రి కరెంట్‌తో అరిగోస పడ్డం

నాకు 4ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. అందులో పత్తి, వరి, పంటలు సాగు చేస్తున్న. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ సార్ ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంట్‌తో పంటలు బాగా పండుతున్నయ్. పగటి పూట పంటలకు నీళ్లు పెట్టి, రాత్రివేళ హాయిగా ఇంటి వద్దనే పడుకుంటున్నం. కాంగ్రెసోళ్లు అర్ధరాత్రి కరెంటిచ్చేటోళ్లు. ఆ రాత్రి చేన్లకు పోతే పురుగులు, పాములు కుట్టి చాలామంది రైతులు చచ్చిపోయిన సందర్భాలున్నాయి. 24 గంటల కరెంట్ పుణ్యమా..అంటూ ఇబ్బందులు లేని జీవితం గడుపుతున్నం. గత పాలకుల పాలనలో ఎట్లుంటిమి... ఇప్పుడెట్లుంటిమని ఒక సారి ఆలోచిస్తే మనకే అర్థమైతది. 3గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెసోల్లు మాకద్దు. కరెంట్ విషయంలో రాజకీయం చేస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు. రైతులను ఆదుకుంటున్న బీఆర్ఎస్ సర్కారుకే జై కొడుతం.

**- సుదాటి సత్యనారాయణరావు, రైతు, (కాల్వశ్రీరాంపూర్)**

..మధ్యపేజీలో



### ధరణి వద్దన్న కాంగ్రెస్‌నే రద్దు చేస్తం..

ధరణి తెచ్చిన కాడి నుంచే రైతులకు మంచిగ సేవలందుతున్నయ్. పట్వార్లు లేకపోవడంతో ఏకాన ముట్టజెప్పకుండనే భూముల పనులవుతున్నయ్. రిజిస్ట్రేషన్లు అయితే అల్కగ అవుతున్నయ్. మీ సేవలో స్లాట్ బుక్ చేసుకుంటే గంటల వ్యవధిలోనే మన పేరు మీద భూమి పట్టా అవుతుంది. అప్పట్లో భూమి పట్టా చేయించుకోవాలంటే గ్రామంలోని మధ్యవర్తి ద్వారా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ రోజుల తరబడి తిరుగుతే.. అధికారులు దయతలిస్తే తప్పా పట్టా అయ్యేది కాదు. సీఎం కేసీఆర్ తీసుకవచ్చిన ధరణి పోర్టల్ వల్ల మన వేలిముద్ర లేకుండా భూమి వేరే వాళ్ల పేరు మీదకు మారడం అసాధ్యం. మళ్లీ పాత రెవెన్యూ వ్యవస్థ వస్తే రైతుల బతుకులు ఆగమవ్వడమే. పటేల్ పట్వారి వ్యవస్థ వల్ల రైతులు ఎంత నష్టపోయారో.. అందరికి తెలిసిందే. కానీ కాంగ్రెసోళ్లు మళ్లా పాతపద్ధతి తెత్తమని తెలివితక్కువ మాటలు మాట్లడుతున్నరు. ధరణి వద్దన్న కాంగ్రెస్‌నే వచ్చే ఎన్నికల్లో ఓటుతో రద్దు చేస్తం. **- అనవేన రాజేశ్, పెంచికల్‌పేట (కమాన్‌పూర్)**



ముత్తారం: పుట్ట మధూకర్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

## గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

.. 11లో

ఒక్క అవకాశమిస్తే ఐదేండ్లు సేవలందిస్తా

మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

## కాంగ్రెస్‌ను తరిమికొట్టండి



తొమ్మిదేండ్ల పాలనను చూసి బీఆర్ఎస్‌ను ఆదరించండి

రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికోరుకంటి చందర్

.. 11లో

వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, కోరుకంటి చందర్